BDJ-3-TE

# యేసును కించపరుచుటకు చేస్తున్న యుద్ధము - కార్యక్రమము 3.

నేటి జాన్ ఆంకర్ బర్గ్ షో, నూత్తన నిబంధన పుస్తకాలింకా వారి చేతులలోనికి రాకమునుపే నిజమైన క్రైస్తవ విశ్వాసాలు ఇవి అని ప్రారంభ క్రైస్తవుల కెలా తెలుసునని కొందరు తెలుసుకోవాలనుకుంటున్నారు.

మరియు పుస్తకాలు వ్రాయబడిన తర్వాత యే పుస్తాకాలు నూతన నిబంధనలో చేర్చబడాలి వీటిని చేర్చకూడదనే విషయాలు వారికెలా తెలిసాయి?

చివరికి, నేడు మన చేతిలో అపోస్తలులు వ్రాసిన పోస్తకాల మరియు పత్రికల మొదటి వ్రాత ప్రతులు లేవు, అలాంటప్పుడు నేడు మనయొద్ద నున్నవి వారు నిజముగా వ్రాసిన వాణి మనకెలా తెలుస్తుంది? వాటిని నేటి జాన్ ఆంకర్ బర్గ్ షో లో మనము తెలుసుకోనున్నాము.

***

**డా. జాన్ ఆంకర్ బర్గ్:** మా కార్యక్రమానికి స్వాగతం. మనము చారిత్రిక యేసును గురించి మరియు మీడియాలో నవల్సులలో పుస్తకాలలో టివి కార్యక్రమాలలో తెలియచేయబడుతున్న క్రైస్తవులు విశ్వసిస్తున్న యేసు మరియు సాంప్రదాయకమైన యేసు పునః నిర్వచించబడాలి లేక ప్రత్యామ్నాయమును తీసుకు రావాలనే వివిధ రకాల ఆలోచనలను గురించి చర్చిస్తున్నాము. మరియు ఇప్పుడు మనమధ్య ఇద్దరు ప్రపంచ ప్రఖ్యాత పండితులు ఉన్నారు నేడు. డా. డారెల్ బాక్, డల్లాస్ థియోలాజికలు సెమినరీలో నూతన నిబంధన పరిశోధన ప్రొఫెసరు, మరియు డా. డానియేలు బి. వాల్లస్, డల్లాస్ థియోలాజికలు సెమినరీలో నూతన నిబంధన అధ్యయన ప్రొఫెసరు.

మరియు జీసస్ సిమినరీకి చెందిన మార్కస్ బోర్గ్ క్రైస్తవ విశ్వాసాన్ని గురించి చూపిన విషయాలు మీకు తక్కప తెలిసుంటుందనుకుంటాను. అయితే నా ప్రశ్నేమిటంటే, ఆ విషయాన్ని మీరలా చూస్తారు? మార్కస్ బోర్గ్, అతని శిష్యునిపేరు రాబర్ట్ డబ్ల్యూ. ఫంక్, ఇతనుకూడా సెమినరీలోనే ఉన్నాడు. ఈ పుస్తకంలో ఫంక్ అంటారు, "సువార్తలు సంఘ విశ్వాసాలను ప్రతిబింబించే కల్పిత కథలతో మిళితమైన యేసును గురించిన జ్ఞాపకాలతో వ్రాయబడిన కథలు". లేదు, వారేమి చెప్పాలను కుంటున్నారు, డారెల్?

**డా. డారెల్ బోక్:** మంచిది, మార్క్ చెబుతున్నారంటే యేసు చెప్పినట్లుగా చెప్పబడుతున్న మాటలు చాలా అత్యున్నతమైనవి మరియు నిజానికి దూరముగా ఉండి యేసు స్వయముగా చెప్పినవి కాక ఆయనను గొప్పవానిగా చూపడానికి ఆయన శిష్యులు వ్రాసినవాట. నిజముగా చెప్పాలంటే దేవుడు నేడునూ అద్భుతములు చేయగల సమర్థుడని మీరునమ్మకుంటే నూతన నిబంధనలో ఉన్న వాటిని బట్టి మీరునూ

అదే స్థితిలో ఉన్నవారుగా ఉంటారు. యేసును గురించి శిష్యులెదుకిలాంటి అభిప్రాయము కలిగియున్నారో మీరు వివరించా గలగాలి. యేసు తనను గురించి తానిలా అనుకొనకుంటే వారిలా చేయులాగున ప్రేరేపించినదేది? కొన్నిసార్లు ఇది యెవ్వరునూ అడగని ప్రశ్నని నా ఉద్దేశము. మరియు ఇది తలపోయుటకు యోగ్యమైనది.

**డా. జాస్ ఆంకర్ బర్గ్:** మంచిది, గత కొన్ని వారములుగా మనము దేనిని చర్చిస్తున్నాము మరియు తెలుసుకున్నామంటే విమర్శలలను ఎడా ఎదుర్కోవాలి? మరియు యేసు సామాన్యమైన మానవుడు లేక ప్రత్యేకమైన మానవుడు, కానీ దేవుడు కాదు, ఎవరి పాపములు క్షమించలేదు, అద్భుతాలేవీ చేయలేదని చెప్పే వారికి మరియు క్రైస్తత్వముకు అనగా ఆయన దేవుడనని చెబుతున్న మరియు ఆయన వచ్చి మన పాప పరిహారం చెల్లించేనని మరియు మనకు నిత్యా జీవమిస్తాడనే వాదముల మధ్య సవాలుల నెలా ఎదుర్కోవాలి. మంచిది, ఆయన మనలను మర్చి శుద్ధిచేయవచ్చు. కనుక వెలుపల ఉన్న ఈ రెండు వాదనలున్నాయి, లేక యేసును గురించిన కథ లున్నాయి, కాని నిజమైన మరియు చారిత్రక మూలాలు క్రైస్తత్వానికి చేరుతున్నాయి కాని యేసు సామాన్య మానవుడనే వాదనకు కాదు.

కాని దానిని నిరూపించడానికి, మనము ఆ సంసిప్త సంగతులను తెలియజేస్తున్నాము. మరియు కొన్ని వారముల నుండి యేసు నిజముగా నివసించాడు మరియు 12 మంది శిష్యులను ఎంచుకున్నాడన్న నిజాన్ని చర్చిస్తున్నాము దీనికి ప్రతిఒక్కరూ అంగీకరిస్తారు. మరియు యేసు మరణించాడు మరియు మరణమునుండి తిరిగి లేచినాడని మనము విశ్వసించిన నిజము, కాని ఆయన మరణించాడనే విషయాన్ని మాత్రం అందరూ నమ్ముతారు. మరియు ఆయన సమాధిలో ఉంచబడిన యాభై రోజులకు పెంతుకోస్తనే యూదుల పండుగకు చెందిన సన్నివేశము జరిగింది దానిలో 12 అపోస్తలులు నిలువబడి ఆయన చంపబడిన అదే నగరములో నిలువబడి బోధించగా 3000 మంది క్రీస్తును అంగీకరించారు. అలా క్రీస్తునంగీకరించిన వారిలోనుండే ప్రజలు రోమా సామ్రాజ్యమంతటికినీ వెళ్లి 15 భిన్న ప్రాంతములలో సంఘములను ఏర్పరచారు సరేనా? మరియు వాటి ఆధారమేమిటి? పెంతెకోస్తురోజున వారు అపోస్తలుల యొద్ద విన్న బోధపైననే.

ఇప్పుడు, పెంతెకోస్తు నుండి ఆ సంఘముల స్థాపనకు మధ్య కాలములో అపోస్తలులు నివసించే యున్నారు సంఘములను దర్శిస్తున్నారు. "పేతురు, ఒక కప్పు కాఫీ తాగడానికి వచ్చారు. మిమ్మొక ప్రశ్న అడగదలచాను". వారు ఏది సనాతన విశ్వాసమో ఏది సనాతన విశ్వాసము కాదో చెప్పగలరు ఎందుకనగా వారు యేసుతో ఉన్నవారు.

దానితర్వాత ముఖ్య విషయాలు, ఆచరణాత్మక బోధనలు మాత ప్రమాణాల రూపంలోనికి వచ్చాయి. మరియు వేదాంతములతో నిండిన పాటలు మరియు కీర్తనలు అందుబాటులోనికి వచ్చాయి. మరియు

బాప్తీస్మము మరియు ప్రభు భోజనము వంటి సంస్కారాలు వచ్చాయి. వాటి తర్వాత అపోస్తలుల పత్రికలు వ్రాయబడినాయి. 40 దశాకము ప్రారంభములోనే అవి వ్రాయబడినవని మీకు చెబుతున్నాము. నిజానికి క్రీస్తు 30 వ దశకంలో మరణించియుంటే అది దాదాపుగా 10 - 15 సంవత్సరములో మధ్య కాలములోనే వ్రాయబడినాయి. అది చాలా త్వరిత సమయమని చెప్పాలి. దాని తర్వాత 60 - 70 దశకములలో వారు హతసాక్షులవడం మొదలయినది, యోహాను మాత్రమే 100 సంవత్సరము వరకు జీవించాడు, కానీ అందరూ 100 సంవత్సరమునకు మరణించారు.

వారు మనకందించిన సమాచారముపైనసే మనమిప్పుడు ఆధారపడి యున్నాము. మరియు వారు నోటిమాటచేత వారు బోధించే మాటలే దేవుని మాటలని వారు దృఢముగా ప్రకటించారు. మరియు వారు పత్రికలను వ్రాసినప్పుడు వారు వేటినైతే చెప్పియున్నారో వాటినే సంఘమంతయూ లేఖనమని విశ్వసించారు. వాటిలోని తప్పులను గురించి నేనిప్పుడు మాట్లాడటంలేదు కాని ఆ కాలముల్ని క్రైస్తవ సమాజము ఆ పత్రికలు ప్రత్యేకమైన విగా భావించారని అందుకే వాటిని భద్రము చేసినారని నేను చెబుతున్నాను. మరియు మనము క్రీ. శ 100 సంవత్సరమునకు ఈ పత్రికలన్నీ ఒక చోటికి చేర్చబడినవి.

ఇప్పుడు, నీవు వాటిని అర్థము చేసుకోగల ఒక విషయమేమంటే అపోస్తలులందరికీ శిష్యులు ఉన్నారు, అవునా? మరియు క్రీ. శ 95 వచ్చేప్పటికి రోముకు చెందిన క్లెమెంటు వచ్చాడు. మరియు యోహానును శిష్యుడైన పోలికార్పు వచ్చాడు. మరియు ఇగ్నేసియాసు వచ్చాడు మరియు పాపియాసు ఇక కొంతకాలమునకు ఐరేనియసు వచ్చాడు. ఇక ఈ క్రమములోనే తర్వాత గమనిస్తే ఈ శిష్యులకు శిష్యులను గమనిస్తాము. అయితే నేను మీ సహాయాన్ని కోరే విషయమేమంటే డారెల్, నిజానికి, అపోస్తలుల వ్రాతల గురించి మరియు వాటిని ఎవరు వ్రాసారు అవి ఎలా బయటకు వచ్చినాయనే సంగతిని కొందరు విద్యార్థులా చెబుతున్నారు?

**డా. డారెల్ బోక్:** మంచిది, నిజానికి ప్రారంభమునుండి అపోస్తలుల సమయము తరువాత వచ్చిన మొదటి వ్రాతలనుండి, ఆ సమయము ప్రత్యేకమైనదని మనము గుర్తించడము జరిగింది, మరియు సంఘమునకు సంబంధించిన మరియు వాటి ఆధారముగా అభివృద్ధిచెందిన ఒక ప్రత్యేకమైన విషయము జరుగుతున్నది. కనుక, ఉదాహరణకు, రోముకు చెందిన క్లెమెంటుగారి వ్రాతలలో మొదటి క్లెమెంటు పత్రిక 42 అధ్యాయం, "అపోస్తలులు ప్రభువైన యేసు క్రీస్తునుండి సువార్తలను అందుకున్నారు. యేసు క్రీస్తు దేవుని నుండి పంపబడినాడు. అంటే క్రీస్తు దేవుని నుండి వచ్చాడు మరియు అపోస్తలులు క్రీస్తునుండి వచ్చారు. కనుకనే ఇరువురునూ సరైన సమయములో దేవుని ప్రణాళిక ఆధారముగా వచ్చారు. కనుకనే దేవుని నుండి పనిని పొందుకున్నవారై, ప్రభువైన యేసు క్రీస్తు పునరుత్తనము వలననూ, మరియు పరిశుద్ధాత్మ దేవుని

వాక్యంలో యిచ్చిన పూర్తి నమ్మకముతోనూ, వారు దేవుని రాజ్యము బహు సమీపముగా ఉన్నదనే సువార్తను బోధించుచు వచ్చిరి. కనుక, దేశములోనూ పట్టణములోని ప్రతి స్థలంలోనూ బోధించిరి, మరియు విశ్వసించిన వారికొరకు ఆత్మద్వారా నడిపించబడిన వారిని నాయకులు గాను మరియు పరిచారకులు గాను నియమించిరి."

కనుక మనకిప్పుడు క్రీస్తు ఉన్నారు; మరియు క్రీస్తు బోధను చూపించగల అపోస్తులులు ఉన్నారు; వారు ప్రపంచమంతటా తిరిగి బోధించుట ఉన్నది; మరియు వారు సంఘములను స్థాపించి వాటిని విడచి వారికి బదులుగా సంఘములో నాయకులను మరియు పరిచారకులను ఏర్పరచుట ఉన్నది. దీనినే పైన చెప్పబడిన మాటలలో చూస్తాము. కాని అపోస్తలుల వద్ద ప్రత్యేకమైనది ఒకటి జరుగుతున్నదనే విషయము గమనిస్తాము, మరియు మనకు ఎక్కువమంది అపోస్తలులు లేరన్న విషయము తెలుసు. ఆ మాటల అర్థాన్ని గమనిస్తే అపోస్తలులు చనిపియినా తర్వాత మరొకరు అపోస్తలులుగా లేరని తెలుస్తుంది. వీరు మాత్రమే యేసు క్రీస్తుతో ప్రత్యక్ష అనుభవము కలిగిన ప్రత్యేక సమూహము.

**డా. జాన్ ఆంకర్ బర్గ్:** అయితే ఆసక్తికర విషయమేమంటే, డాన్, నిజానికి పేతురుద్వారా క్లెమెంటు నియమించబడి యున్నాడని తెలుస్తుంది. రోములో నాయకునిలా ఉండులాగున పేతురుద్వారా నియమించబడినాడా?

**డా. దానియేలు బి వల్లాస్:** అవును.

**డా. జాన్ ఆంకర్ బర్గ్:** కనుక ఇక్కడ చారిత్రక వ్రాతలను గురించిన దృఢమైన విషయాలను తెలియచేసిన జీవించియున్న అపోస్తలులు వ్రాసిన వ్రాతలవంటి వె వ్రాసిన మరొక శిష్యుని వ్రాతలు ఉన్నాయి.

**డా. దానియేలు బి వల్లాస్:** కచ్చితంగా. నిజానికి, యుసూబియసు పత్రికలను గ్రంథస్తం చేయడానికి కచ్చితమైన సాక్ష్యములను గురించి ఆలోచిస్తున్నప్పుడు, చేసినదేమంటే తనయొద్ద నున్న అన్ని ప్రతులను పరిశిలించాడు. మరియు హోమోలోగొమేనియా అని పిలువబడే దానికి వచ్చాడు, అనగా, పుస్తకాలు, మూల పుస్తకాలు- మనము వాటిని గురించిన విషయాలను మరొక కార్యక్రమంలో తెలుసుకోనున్నాము- కాని మూల పుస్తకాలను రెండవ శతాబ్ద అంతమునకు అందరూ అంగీకరించారు. వారు చెబుతున్నా వాటిలో దాదాపుగా ఇరవై పుస్తకాలు అపోస్తలులకు చెందినవిగా తెలుస్తున్నవి. యుసూబియసు గారు మధ్యదరా సముద్రతీర ప్రపంచమంతటిలోని సంఘములలోని బిషప్పు తర్వాత బిషప్పుకు తర్వాత బిషప్పుకు తిరిగి బిషప్పుకు వెళ్లి సేకరించాడు.

**డా. జాస్ ఆంకర్ బర్గ్:** మంచిది, నాకు మరొకరి మాటలను తెలియజేయండి, అది పోలికార్పుది. మరియు ఈయన యోహాను యొక్క శిష్యుడు తెలుసా?

**డా. డారెల్ బోక్:** ఈయన అపోస్తలుడైన యోహాను గారి శిష్యుడు. మరియు నిజానికి ఇది పోలికార్పు యొక్క శిష్యుడైన ఐరేనియసు యొక్క మాటలలో నుండి తీసుకోబడినవి. ఇది నాస్తికత్వమునకు వ్యతిరేకముగా, 311 లో వ్రాయబడింది. దానిలో సువార్తలు ఎక్కనుండి వచ్చాయనే ఆచారమును గురించిన సువార్తల యొక్క సంసిప్త విషయమును తెలియజేస్తుంది. "మత్తయి తన సువార్తలను హెబ్రీయుల కొరకు వ్రాసాడు [అనగా యూదులు], వారి స్వభాషలో అదే సమయములో పేతురు మరియు పౌలులు రోములో సువార్తను బోధించుచు సంఘములను కడుతున్నారు. వారి తదనంతరము [60 దశకంలో నీరో హింసల కాలములో వారి మరణము గురించిన భ్రాంతి, సరేనా, వారి నిష్క్రమము తర్వాత, అనగా, వారి మరణము], మార్కు, పేతురు శిష్యుడు మరియు తర్జుమాదారుడుగా ఉండి పేతురు చెప్పిన విషయాలను వ్రాసి మనకు అందించాడు. లూకా, పౌలు యొక్క అనుచరుడు, తన బోధకుడు తెలియచేసిన వాటిని ఒక సువార్తగా వ్రాసాడు. తర్వాత యోహాను, ప్రభువు శిష్యులలో ఒకడు, ఆయన రొమ్మున ఆనుకొనిన వాడు, ఆసియాలోని ఎఫెస్సులో నివసిస్తున్నప్పుడు స్వయముగా సువార్తను వ్రాసాడు."

కనుక ఇలా మనకు నాలుగు సువార్తలు వ్రాయబడినవి. మీరు గమనిస్తే ఇద్దరు మత్తయి మరియు యోహాననే ఇద్దరు అపోస్తలులైన సువార్తికులు వ్రాసారు. మరొకరేమో పేతురును అతి సన్నిహితుడైన మార్కు. మరొకరేమో పౌలుకు అతి సన్నిహితుడైన లూకా గారు. దాని తర్వాత, కొన్నిసార్లది సవాలు చేయబడినది. కొందరనే విషయాలను గమనిస్తే, కాని, లుకా సువార్తను నిజముగా పౌలు వ్రాయలేదు. వారు ఎవరో ఒకరిని ఎంచుకుని పౌలు యొద్ద వ్రాయడానికి ఉంచారు. కాని అలాంటి సలహాలో గమనిస్తే ఒక సమస్య ఉన్నది. అదేమంటే, పౌలుకు సహకారులుగా ఉంది లూకా మరియు అపోస్తలుల కార్యములను వ్రాయగలిగిన వారెవరైనా ఉన్నారా గమనించాడని? తిమోతి ఉన్నారు, తీతుకు ఉన్నారు, బర్నబా ఉన్నారు మరియు సీలలు ఉన్నారు. ఇలా సమర్థులైనవారి చితా పొడవుగానే ఉంది. ఈ పుస్తకమును వ్రాయడానికి పౌలు సహకారాలు ఎవరున్నారని చూస్తున్నాను దానివలన అపోస్తలుల సహవాసము లభిస్తుంది. అనేకులు ఉన్నారు, ఒక చిన్న సమస్య ఉంది: సంఘ ఆచారంలో గమనిస్తే, సంఘ ఆచారము వ్రాసినది లోకాని అని నమ్ముతున్నది. అయితే లూకాను గురించిన ఆసక్తికర విషయమేమంటే పౌలుకు అతి సన్నిహితులైన వారిలో ప్రముఖుడు లూకాగారు కాదు. అయితే నేనిప్పటి వరకు చెప్పిన వారందారిలో పౌలును చూపించగలవాడు లూకా మాత్రమే. కాని మీరు పేరులను చీట్లు వేస్తున్నట్లైతే - వాటికి అవసరమైన నియమాలు మీరే వ్రాసుకోవాలి- ఒక పేరు తీయాలనుకుంటే, మీరు లూకా గారి పేరును వెలికి తీయలేరు.

కనుక సమస్య ఏమిటంటే లూకా దానికి సంబంధించువాడు కాకుంటే మరి ఆయన ఎలా పౌలుకు అంత సన్నితుడుగా ఉన్నాడు? అదే అసలైన విషయము.

**డా. జాన్ ఆంకర్ బర్గ్:** "అపోస్తలులు నాకు చెప్పినదిదే" లేక "నాకు తెలిసినదిదే" ఈ విషయములన్నిటికీ దాగిరా సంబంధముకలదని అపోస్తలుల శిష్యులు చెప్పడములోని ప్రాముఖ్యత ఏమిటి?

**డా. డారెల్ బోక్:** ఇక్కడి విషయమేమంటే వీటితో పాటుగా సంఘము వస్తున్నది, మరియు ఈ సంగతులను వారు అపోస్తలులకు మరియు అపోస్తలుల శిష్యులకు ఆపాదించుచున్నారు. ఇప్పుడు మరలా, మీరు నియమాలను ఏర్పరుస్తున్నారనుకోండి, మీరే నియమాలను రూపొందించాలి. యేసు సామాన్య మానవుడిని వాదించే వారంటారు, సంఘము ఎదుగుతున్న కొలది అవసరమైన నియమాలను ఏర్పరచుకుంటుంది, వారు అవసారునుకూలంగా వేదాంతాన్ని ఏర్పర్చుకుంటున్నారు, అవునా? కనుక వాటితో పాటుగా వాస్తు చెబుతున్నారు, "మంచిది, మనకు అపోస్తలులు లేక అపోస్తలులకు సన్నిహితులైనవారితో వ్రాయబడిన నాలుగు సువార్తలు ఉండక పోయేవి. మనకు అపోస్తలులు మాత్రమే వ్రాసిన నాలుగు సువార్తలు ఉండేవి". నాకేమనిపిస్తుందంటే నీలేవీ నియమాలను వ్రాసుకుంటే మీరు వాటిని పూర్తిగా అపోస్తలులచే వ్రాయబడేలాగున చేయవచ్చు, అనగా, ఇతరులు ముట్టుకోనటువంటి ఎంపిక చేయబడిన నలుగురు అపోస్తలులచే వ్రాయబడిన సువార్తలు ఇద్దరు అపోస్తలుల ఇద్దరు అపోస్తలుల శిష్యులు వ్రాసిన వాటికి బదులుగా ఉండేవి.

**డా. దానియేలు బి వల్లాస్:** అయితే ఆ సన్నిహితులతో ఒకరేమో ప్రత్యక్ష సాక్షి కాని ఒక అపోస్తలునికి సహాయకుడు. మరొక మాటలో, పౌలు తరువాత చర్చబడినాడు.

**డా. డారెల్ బోక్:** ఖచ్చితముగా చెప్పారు.

**డా. దానియేలు బి వల్లాస్:** కనుక ఈ విధముగా ఆలోచిస్తే లూకా రెండు అడుగులు వెనక్కి వెళ్ళాడు, మరియు మీరిప్పటికీ గమనించి నట్లుగా ఆయనకు స్వల్ప పాత్ర మాత్రమే ఉంది...

**డా. డారెల్ బోక్:** ఇక్కడ గమనించ వలసిన మరొక వెత్యాసమున్నది. కొందరు మార్కు పౌలు సువార్తను ప్రతిబింబిస్తున్న దంటారు, మరియు ఈ వృత్తాంతములో వారు అపోస్తలులను ఒకరికి ఒకరిని వ్యతిరేకముగా చిత్రీకరిస్తుంటారు. మత్తయి, పేతురు మరియు యాకోబులను క్రైస్తవ విశ్వాసానికి ఒక వైపున ఉంచుతారు - వారు ఎక్కువగా యూదులు. ఇక పౌలు మరియు మార్కులు క్రైస్తవ విశ్వాసిని మరొక వైపున ఉంచుతారు- వారు ఎక్కువగా అన్యులను గురించి చెబుతుంటారు. ఈ విషయానికి వస్తే మార్కు పౌలుకు ఎక్కువగా

సహకారిగా ఉన్నట్లుగా ఉంటుంది. కాని ఆచారము అతడిని పౌలుకు సహకారిగా అంగీకరించదు. ఆచారము మార్కును పేతురు సహకారిగా అంగీకరిస్తుంది కదా? మార్కు గారు అటు డెమోక్రాటులా మరియు రిపబ్లికనులకు కూడా ఆమోదయోగ్యుడైన వాడు. కనుక యేసు సామాన్య మనుష్యుడని చెప్పేవారు చూపించే సంబంధములో చాలా వ్యత్యాసాలు ఉన్నట్లుగా గమనించగలుగుతాము.

**డా. జాన్ ఆంకర్ బర్గ్:** అవును, మరియు ఇది ఎప్పటికీ అంతు చిక్కని వాగ్వాదముగా ఉండిపోతుంది. నిజమేమంటే, 1 కొరింథీ 15 లో పౌలు చెబుతున్నాడు, నేనైననేమి వారైననేమి, నిజానికి, ఆలాగుననే మేము ప్రకటించుచున్నాము, ఆలాగుననే మీరును విశ్వసించితిరి. [1 కొరింథీ 15:11].

**డా. డారెల్ బోక్:** అది కచ్చితముగా నిజము. యేసు సామాన్య మనుష్యుడని వాదించే వారు ఈ చిన్న విషయాలను ఎత్తి పెద్దవిగా చేసి చెబుతున్నారు. వారలా చేసి చెప్పాలి. వారు బైబిలును ఇలా మార్చి చూపించాలి. వారు బైబిలును నీలా మార్చి చూపించగలిగి నట్లైయితే, అప్పుడు వారికి క్రైస్తవ విశ్వాసము ఎక్కడ ఉంది ఏ సమయములో ఉంది అని అనేక విధములైన విషయాలను చేర్చడానికి స్థలము లభిస్తుంది. కాని బైబిలంతా ఏకముగా ఉంటె ఇలాంటివి చూపించలేక పోతే వాటిని లోపలి తీసుకు రాలేరు కదా. నేను రాముకు లేక యూరపులోని కొన్ని స్థలములకు వెళ్ళినప్పుడు ఒకరీతిలోనే లేక మరొక రీతిలోనే పేతురు మరియు పౌలు ఇరువురునూ ప్రక్కనే ఉన్నట్లుగా చూపించే చిత్రాలు అనేకములు చిత్రించబడినట్లుగా చూసినట్లు గుర్తొస్తుంది. మీకు తెలుసా, మీరు పరిశుద్ధ పౌలు మందిరానికి వెళితే అక్కడ పౌలు పేతురునూ ప్రక్కనే ఉన్నట్లుగా చూపించబడుతుంది. పేతురును పౌలునూ ప్రక్కనే ఉన్నట్లుగా ఉండే మోసాయికు అక్కడ ఉన్నది. మరియు పరిశుద్ధ పేతురు స్క్వేరుకు వెళితే అక్కడ పేతురు గారి ప్రతిమయు మరియు పౌలు గారి ప్రతిమయు ఉంటాయి. మందిరము వీరిరువురి సంబంధమును గురించి మరియు క్రైస్తవ విశ్వాస ప్రారంభమునుండి సంఘము విశ్వసించి అనుకరించిన ఒక విషయాన్నవి చూపిస్తున్నాయి.

**డా. జాన్ ఆంకర్ బర్గ్:** అవును. మరొక్కసారి మనము చెప్పడానికి ఆలోచిస్తే, 100 సంవత్సరమును అపోస్తలుల సాక్ష్యములు వ్రాయబడినాయి, సరేనా? అపోస్తలుల శిష్యులు వాటిని గుర్తించారు మరియు ప్రాధమికంగా చెప్పార, మరియు ఇది వారు కలిగియున్న అపోస్తలుల వ్రాతలకును మరియు వారి బోధనలను చాలా వ్యథాసమున్నట్లుగా కనుగున్నారు. ఇప్పుడు, దేవుడు వారికి నిజముగా ఇచ్చినదేది మరియు వారి యొద్ద మిగిలినదేమిటనేది గ్రహించడానికి సంఘానికి కొంత సమయం పట్టింది. కానీ చివరికి వారిది చేశారు, మరియు వారు అదే ప్రామాణిక యొద్దకు వచ్చారు: ఇవి అపోస్తలుల వ్రాతల లేక వ్రాసినవారు అపోస్తలుల సహకారులేనా? ఇది నిజమైన విషయములేనా, సరేనా? ఇప్పుడు, మనము తిరిగి వచ్చినప్పుడు గ్నోస్టిక్ సువార్తలు, సరే, ఎప్పుడు వ్రాయబడినవనేది తెలుసుకోనున్నాము, సరేనా? దాని తర్వాత ఇంకా ముందుకు

వెళ్లి యేసు చెప్పిన మరియు ఆయన చెప్పినట్లుగా తాము విన్నామని చెప్పిన అపోస్తలుల సాక్ష్యములోనుండి మనలను ఆశ్చర్య పర్చే విషయాలను గురించి తెలుసుకోనున్నాము, సరేనా? దేవుని కుమారుడై యుండుట మరియు మెస్సయ్యగా ఉండుటనే అంశాలు. ఈ మనసునుకు ఆశ్చర్యాన్ని కలిగించే విషయాలు. మీకు ప్రత్యేకముగా కనిపించిన, మరియు ఎవరైనా అడిగినప్పుడు బైబిలులోనుండి మీరు చూపించగలిగిన వచనాలు ఏమిటి? వాటిని తిరిగి వచ్చిన తర్వాత మాట్లాడుకోనున్నాము.

****

మంచిది, మేము తిరిగి వచ్చాము. మరియు మనము డా. డారెల్ బాక్, చారిత్రక యేసును గురించిన పండితుడు మరియు నాయకుడితను; మరియు డా. దానియేలు బి. వాల్లస్, నేటి ప్రపంచములో పేరుపొందిన లేఖన అధ్యయనకారుడు, మన నూతన నిబంధన గ్రీకు ప్రాధమిక ప్రతులపై అధికారము కలిగినవాడు. మరియు మీరిక్కడ ఉండటం చాలా సంతోషకరమైనది. మీతో మాట్లాడతాము గొప్ప ఘనత. మేమెక్కడ విడిచామో అక్కడనుండి మొదలుపెట్టాలనుకుంటున్నాము. నిజానికి, మీయొద్ద యేసు, అపోస్తలుల, పెంతెకోస్తు, మరియు ప్రారంభించబడిన సంఘము ఉన్నది, మరియు పత్రికలు మరియు సువార్తలు వ్రాయబడుటం జరిగింది, మరియు అవి అధికారికంగా ధ్రువీకరించిన విషయాలుగా చెబుతున్న అపోస్తలుల శిష్యులు ఉన్నారు. మరియు మనమీ విషయాన్ని అర్థం చేసుకోవాలి, గ్నోస్టిక్ సువార్తలు ఎప్పుడు వచ్చాయి మరియు క్రైస్తవ విశ్వాసములోనుండి తొలిగిపోయిన విషయాల గురించి ముఖ్య సంగతి ఏమిటి?

**డా. డారెల్ బోక్:** మంచిది, అవి మొదటి శతాబ్దపు చరమాంకంలో మరియు రెండవ శతాబ్దపు ప్రథమాంకములో ప్రారంభమైనవి. అయితే వాటిని నిజముగా గ్నోస్టిక్ గా అమర్చే అంశాలేవంటే వాటినీ మరియు పాత నిబంధన విషయాలకు మధ్య నుండే వ్యతాసాలు మరియు యూదా మతమునుడి క్రైస్తవ విశ్వాసము నేర్చుకుని పాటించుకున్న వాటి మధ్య నున్న వ్యత్యాసము. ప్రాథమికమైన అంశం మేమంటే ఈ ప్రపంచము రెండు వైపులకు ఊగిసలాడు ప్రపంచము. చెడ్డ వాటితో ఉన్న ప్రపంచము ఉన్నది, మరియు ఆత్మీయ విషయాలతో నిండిన మంచి ప్రపంచ మున్నది. దేవునికిని మరియు చెడుగునకును ఎటువంటి సంబంధము లేదు కనుక వాటి ప్రారంభమునకు దేవునికిని సంబంధములేదు. తన స్వరూపమందు కలుగ చేయాలనుకున్న దేవునికి చెందిన కొన్ని లక్షణాలున్నాయి ప్రక్రియలో చెడిపోయాయి. కనుక సృష్టి ఆరంభమునుండి పాతమైపోయిన సృష్టి. ఇది ఆదికాండము 1లో మరియు మరి కొన్ని వాక్యభాగాలలో చెప్పబడిన యూదా విశ్వాసానికి వ్యతిరేకమైనది, దేవుడు సృష్టించినప్పుడు అవి మంచిగా ఉన్నవి. ప్రారంభములో అవి మంచివి, మరియు పతనమనేది సృష్టిలోని ఒక ప్రతిక్రియలోనుంచి వచ్చిన విషయము. కనుక, వెనువెంటనే నీవు సమస్య లోనికి వెళిపోతున్నావు.

**డా. జాస్ ఆంకర్ బర్గ్:** మరియు మీయొద్ద మూలాంశములకు చెందిన విషయాలున్నాయి అవి మరొక విషయాలు కలిగిన ఏ క్రైస్తవుడైననూ తృణీకరిస్తాడు.

**డా. డారెల్ బోక్:** ఈ ఆలోచనలో అతి ముఖ్యమైన విషయమేమంటే క్రైస్తవులు సృష్టిని గురించి సనాతనమైన వృత్తాంతముగా భావిస్తున్నది యూదా మతములోనుండి వెలువడిన క్రైస్తవ విశ్వాసిని చెందినదై యున్నాడన్న అంశము. కాని గ్నోస్టిక్కు బాధలకు చెందిన సృష్టి క్రియ అటువంటి బోధనల దగ్గరకు నడిపించడములేదు. ఇది యూదా మాత సిద్ధాంతము, వాటికి యూదా మాత వ్యక్తిత్వమున్నది, కాని సృష్టి ప్రారంభములో మంచిదిగా ఉన్నదన్న ఆలోచన దానిలో లేదు. కనుక ఈ విషయాలను వింటున్నవారికి వెంటనే ఇది వ్యతిరేకమైనదనే ఆలోచనను ఇది తలియచేస్తుంది.

**డా. జాస్ ఆంకర్ బర్గ్:** గ్నోస్టిక్కు విషయమని ఈ వ్రాతలు ఎప్పుడు వెలువడినాయి?

**డా. డారెల్ బోక్:** ఒక క్రమబద్ధమైన రూపములో ఈ గ్నోస్టిక్కు విషయాలు రెండవ శతాబ్దము ప్రధమాంకములో బయలుదేరినాయి.

**డా. జాస్ ఆంకర్ బర్గ్:** సరే, అంటే క్రైస్తవ సంఘము క్రీస్తును గురించి వ్రాతలు కలిగిన సమయము నుండి చాలా కాలము తరువాతది ఇది.

**డా. డారెల్ బోక్:** ఆవుని మీరందే కశ్చితముగా నిజము.

**డా. దానియేలు బి వల్లాస్:** కనుక క్రీస్తే సృష్టికర్త అనే దృశ్యము అప్పటికే ప్రాధమిక క్రైస్తవ కీర్తనలలో పూర్తిగా చొప్పించబడిటను గమనించ వచ్చు. గ్నోస్టిక్ విషయాలు దానికి చాలా దూరముగా ఉంటాయి. అయితే వారు సరైనరీతిగా ఎదుర్కునే విషయాలేమంటే అవి రెండు విధానాలలో కనబడతాయి. మొదటిది వారు వాటికి అపోస్తలుల పేరునో లేక ప్రముఖ వ్యక్తులైన మరియ లేక ఫిలిప్పు లేక తోమా లేక యూదా లేక మరొకరి పేరునో వాటికి జోడిస్తారు. కాని యూదా, వారు దానికి అంగీకరించ బడటానికి మార్పడము జరుగుతున్నది ఎందుకంటే ఆయన ఇతరులచే గౌరవించి బడినవాడు కాదు; మంచి కారణములకు కూడా. ఇక వారు చేసిన మరొక్క విషయమేమంటే వారి సువార్తలు వృత్తాంతమైనవి కావు. ఇదంతయూ శారీరకమైనవన్నీ చెడ్డవి మరియు ఆత్మీయనవైనవన్నీ మంచివని ద్వైత్య నియామముపై ఆధారపడి ఉంది. వృత్తాంతమైనవి సువార్తలు కాకపోవుట వలన, ప్రపంచమును పూర్తిగా సారూప్యకమైనవి లేవు, మరియు అవి చారిత్రికంగా కూడా రుజువు చేయబడలేవు. అందుకే అవి, నా ఉద్దేశములో, గ్నోస్టిక్కు విషయాలలోనివాటికినీ మరియు నూతన నిబంధన సువార్తలలోని వాటినీ చాలా వ్యత్యాసముంది. అయితే

నూతన నిబంధన చారిత్రిక పరిశీలనకు లోనైనది కనుక చారిత్రికంగా నిరూపించగలిగినది కానీ గ్నోస్టిక్ వ్రాతలసేవి అలాంటివికావు.

**డా. జాస్ ఆంకర్ బర్గ్:** అవును. మనమిక్కడ కొన్నిటిని స్పష్టము చేయాలనుకుంటున్నాను, అదేమంటే యేసు ప్రత్యేకతలు మరియు యేసు సామాన్య మానవుడనే సిద్ధాంతాల వ్రాతలలో కొంత మోసము జరుగుతుందనుకుంటాను. మరియు అదేమంటే, మరలా, ప్రాధమిక ప్రతులను మరియు ప్రప్రధమమైన ప్రతులను వ్యత్యాసము. అనేక క్రైస్తవులు దీనిని అర్థము చేసుకోలేదు మరియు అపోస్తలుల శిష్యులు వాటిని అర్థము చేసుకోలేదు. కాని దానిని గమనించండి.

**డా. డారెల్ బోక్:** కాని ప్రత్యేకతలలో తరచుగా ఉండేదేమంటే ప్రాధమిక క్రైస్తవ విశ్వాసానికి ప్రత్యామ్నాయ క్రైస్తవ విశ్వాసము ఉంది. కనుకనే రెండవ, మూడవ నాల్గవ శతాబ్దములలోనూ వాగ్వాదములు జరుగవుతున్నప్పుడు అవి తిరిగి మొదటి శతాబ్దముకు నడిపించేవి. కాని మొదటి శతాబ్దములో ఈ ఆలోచనలను వ్యక్తము చేయగలిగిన ప్రతులు మనకు లేవు, సరేనా? మనకు మొదటి శాతాబ్దములో నుంచి వచ్చిన ఆలోచనలు కేవలము ఆచారములనుండి వచ్చినవి. ఇప్పుడు, వారు చెప్పేదేమంటే ఈ ఆలోచనలన్నీ తుడిచిపెట్టబడినవి కనుక మనకవి లేవు. కానీ మనయొద్ద నున్న వ్రాతలలో కూడా ఆ ప్రతులు కనిపించవు, అక్కడ కొందరు అపోస్తలులలోని రచయితలకును మరియు వారికి వ్యతిరేకములైన విషయములని కొందరు అనుకొనుచున్న వాటినీ మధ్య వాగ్వాదము జరుగుతున్నది. సృష్టిని గురించిన కల్పిత విషయాలు అందులో వీటిలోనూ ఉండవు. కనుక రెండు మూడు నాలుగు శతాబ్దములలో గ్నోస్టిక్ సిద్ధాంతముగా పిలువబడినది మొదటి శతాబ్దములో లేదు, మరియు అవి భిన్నాభిప్రాయముకు లేక వెనుకకు నడిపిస్తున్నాయి, దాదాపుగా మొదటి శతాబ్దపు రాచరికమునకు చెందినదిగా అనిపిస్తూ యేసు సామాన్య మనుషుడని వాదించే వారికి అనుకూలమైన ప్రత్యామ్నాయ క్రైస్తవ విశ్వాసాలను వివరించులాగున చేస్తాయి.

**డా. దానియేలు బి వల్లాస్:** అది చాలా మంచి విషయము.

**డా. జాస్ ఆంకర్ బర్గ్:** మంచిది. మనమేది కోరుతున్నామంటే..

**డా. దానియేలు బి వల్లాస్:** నేనిది జోడించ గలిగినట్లైతే. మొదటి శతాబ్దములోనుండి మనకీ ప్రతులు లేవనేది నిజమైన విషయమే కాదు. మనకు రెండవ శతాబ్ద ప్రారంభములో వాటిని గురించి మాట్లాడగలిగిన పౌరాణిక రచయితలు కూడా లేరు, ఎందుకనగా వారింకా లేరక్కడ. రెండవ శాతాబ్దపు రెండవ అంకంలో పౌరాణిక రచయితలు వచ్చారు, ప్రత్యేకంగా ఐరేనియసు, టర్టూలియను, మిగిలిన వంటివారు, వారు ఇవి

చేదు ప్రతులని చెప్పిన వారు; ఇది అసలైన క్రైస్తవ విశ్వాసము కాదు; అపోస్తలులనుండి ఉన్న క్రైస్తవ విశ్వాసమిది కాదు అన్నటువంటివారు.

**డా. డారెల్ బోక్:** కానీ వాటిని గురించిన కొన్ని విషయాలు 120-130 కాలానికి వచ్చినవి కానీ పూర్తి సంగతులు రెండవ శతాబ్దపు రెండవ భాగానికి తెలియబడినవి.

**డా. జాస్ ఆంకర్ బర్గ్:** మంచిది, కనుక ఒక వ్యక్తి గురించి కాని లేక ఉద్యమమును గురించిన చారిత్రిక ఆధారాలు ప్రాధమిక ప్రతులలో ఉన్నాయి.

**డా. డారెల్ బోక్:** అదే జరిగిందనే పుకారులు బయలుదేరినవి.

**డా. జాస్ ఆంకర్ బర్గ్:** అయితే నిజమేమంటే, మన నూతన నిబంధనలో 27 పుస్తాకాలు ఉన్నాయి. ఇప్పుడు, వచ్చేవారంలో మనము చర్చించనున్న దేమంటే, ప్రపంచములోని మారె మతములోనూ లేకుండా కేవలము యేసులోనే ఉన్న రెండు విషయాలు అవేమంటే, ఆయన దేవుడనని ప్రకటించుకున్నాడని మరియు ఆయన మృతిని గెలిచి లేచుట వలన తన ప్రకటనను నిరూపించుకున్నాడని క్రైస్తవులు చెప్పుట.

మనమా అంశములన్ని నేర్చుకోనున్నాము మరియు బైబిలులో ప్రతి ఒక్కరూ గుర్తించగలిగిన ప్రఖ్యాత వాక్యములైన కొన్ని మాటలు ప్రారంభ ప్రతులలో వ్రాయబడినట్లు కనుగొనుట. దాని తర్వాత ప్రకటనలు. మరియు ఇంకా మనము ముందుకు వెళితే క్రైస్తవ సంఘములకు వ్యతిరేకముగా నేడు ప్రభలిపోతున్న కమరొకరకమైన ఆలోచనలు. లేఖకులు వాక్యములను మారచలేదని మనకెలా తెలుస్తుంది? మనకు అనేకరకములైన ప్రతులలోని మాటలలో వ్యత్యాసములు ఉండగా, ఏది మీకు నిజమైనది. కనుక తప్పక మా కార్యక్రమాన్ని చూడండి. యేసు సామాన్య మనుషుడనే సిద్ధాంతముకు చెందిన వారున్న సమాజములో మనము అటువంటి వారికి సమాధానమిచ్చుటకు క్రైస్తవ విశ్వాసమును గురించిన కీలక విషయములివి.

**మా మరిన్ని టీవీ ప్రోగ్రామల్ని చూసేందుకు ఉచిత FREE John Ankerberg Show App download చెసుకొండి**

**“Pray to accept Jesus Christ” @ JAshow.orgను**

**Download చెసుకొండి**

**కాపీరైట్ 2015 ATRI.**